# డబ్బు-1

కట్టుకున్న గళ్ళలుంగీ మోకాళ్ళదాకా ఎత్తి బిగించి, పద్మాసనం వేసి ముచ్చటేస్తూ, వర్తమానాన్నీ భవిష్యత్తునీ ఒక్కలాగే బూతులు తిడుతూ అతను లెక్చరుసాగిస్తున్నాడు, నే నా రైలు పెట్టెక్కే సరికే. అతని చుట్టూ అతని పార్టీ యెనిమిది తొమ్మిది మందున్నారు. జిడ్డు మరకలున్న తన టెర్లిన్ చొక్కా గుండీ వీకకు తగిలేవరకూ వెనక్కిలాగి ఒక చేత్తో రెండో చెయ్యి రాసుకుంటూ, పదిమందున్నా ఒక్కర్నే ఉద్దేశించి మాట్లాడ్డం అతని అలవాటు అతని కళ్ళ కింద పొంగు, అతనికి నిషా వస్తువులు నిషేధం లేదంటుంది. అతని జుట్టు మూడుగజాలుంది.అతని గెడ్డం మూడ్రోజులుంది. అతను మూడు కాలాల గురించీ త్రికాల జ్ఞానిలా ఒక్కలాగ మాట్లాడగలడు. పోయిన యుద్ధంలో మిలటరీ కెళ్ళి పాడై పోయినవాళ్ళాగో, లేకపోతే నాలుగుసార్లు జైలుకెళ్ళి బాగు పడ్డ వాళ్ళాగో వున్నాడు. "అన్నా" అని పలకరిస్తే, "ఏం బామ్మర్దీ" అని పలికే రకంలా, చూస్తేనే నమ్మకూడదన్నట్టున్నాడు. అతనికి 45 సంవత్సరాలు వుండొచ్చు.

ఈలోగా ఒక కుర్రాడు — అతని పార్టీవాడే — రైలు పెట్టెక్కి అతనికి రెండు బీడీకట్టలిచ్చేడు.

అతనా కుర్రాడివేపు శపిస్తున్నట్టు చూసి "నీలాంటి దాశ్వేగ్రా అవతలిదికెళ్ళి అగ్గిపెట్లు తెమ్మంటే ఆర్నెల్ల కడుపుతో సహా తిరిగొచ్చిందట! లేకపోతే యింత సేపట్రా లంజి కొడుకా! - ఒక బీడికట్ట తెమ్మంటే?" అని ఆప్యాయంగా ప్రశ్నించేడు.

కుర్రాడు "ఒకటి కాదు గురూ! రెండూ" అన్నాడు నవ్వుతూ.

"అన్ని తెలివి తేట్లుండబట్టేగ్రా లారీ క్లీనరయ్యేవు. ఎక్కడ నస్తే నచ్చేవ్ గాని 'టీ' లేవి?"

"తెస్తున్నాడు గురూ" అని ఆ కుర్రాడంటూ వుంటే ఒక 'టీ' కుర్రాడు ప్రవేశించి వాళ్ళ పార్టీ అందరికీ 'టీ' లు అందించేడు.

అతను 'టీ' చవిచూసి, చప్పరించి, మింగతా 'టీ' అలాగా గెడగడా తాగేసి కిటికీలోంచి తుప్పని ఉమ్మి "సిస్సీ! ఇంతకంటె కిరసనాయిలు నయం. ఏసి 'టీ' తాగితే సిన్నప్పుడు తాగిన ఆవు పాలు కూడా బైటికొచ్చేసేట్లుంది" అంటూ గ్లాసు పక్కవాడి కందించాడు.

అతని మాటలకి అంతా నవ్వేరు. దాంతో అన్యాయం కేసు గెల్చిన ప్లీడర్లా అతను రెచ్చిపోయేడు.

"ఒరే అబ్బాయ్! ఈ 'టీ' లో టీయాకు లేస్తాడా, ఎంగిలాకు లేస్తాడ్రా మీ ప్రొప్రైటరు" అని 'టీ' కుర్రాడ్ని తిట్టి మన బతుకులు యీ టీ నీళ్ళలా ఐపోనాయి గురూ.

అంతా సెకెండేండు బతుకులు. ఎక్కడ సూడు, సవకభారు వస్తువులూ, నాసిరకం మనుసులేను.

"నా సిన్నప్పుడు సూడు; గాంధీగార్లాంటోడు ఒకస్సారి మొటొచ్చేడంటే అటు లండన్నుంచిటు లంక్రేవ్వరకూ ఎవుడికి అందరంగాక గడగడ్లాడిపోయీవోరు, తెలీజెప్పమని. మళ్ళీ ఆ బాబు కాడికే ఎల్లీవోరు. మళ్ళీ అలాటోడే నెహ్రూయూ. ఎనకి జేన్మలో పూజ తక్కువై మన్లో పుట్టేడుగాని నేకపోతే అమెరికాలో పుట్టాల్సినోడు. ఆ బాబు యిదేశాలెత్తే ఏటి సేసీవోరో ఎరికా? ఎత్తుకొని నెత్తి కెక్కించుకునేవోరు. కాళ్ళుకడిగి నీళ్ళు జల్లుకునేవారు. ఇంకాడాళ్ళు సంగత్సరేసరి రోడ్డు కెగబడి పోయీవోరుట. ఆ బాబు సిన్నతనంలో ఓపాలి రష్యా ఎత్తే ఏటైందో తెల్సా? మాకు రాజు లేడు. రాజులాగున్నావు మాకు రాజునేసుకుంటావని అక్కడోళ్ళు బతిమిలాడ్నా, ఆ బాబొచ్చీసేట్ట. మనిసంటే అతగాడు మడిసి. బంగారం కడ్డీ; ఇనపగుండు.

అంతెందుకు. నా సిన్నప్పుడు పంచాయితీ పెసిడెంటు పంతుల్లేడూ? చూస్తే పది జనమల పాపాలు పోయీటట్టుండే వోడు. ఇప్పుడూ వున్నారు, పెసిడెంట్లు మనకి! ఏం నాబం? పొట్టకోస్తే మాంసం ముక్కతప్ప అచ్చరం ముక్కుండదు. నోరిప్పితే సరేసరి. పుప్పిపల్లూ, కొండనాలుకా తప్ప మాట పెగల్దు" అంటూ అతనక్కడితో ఆగి, పక్కనున్న బీడీకట్ట లోంచి ఎంచొక బీడీ తీసి, దాని రెండోవేపు నోట్లో పెట్టుకొని, శివుడు శంకం వూదినట్లు వూది, మళ్ళీ సన్నవేపు

నోట్లో పెట్టుకుని, అంటించి, గట్టిగా దమ్ము లాగాడు కాని పొగ సమంగా రాలేదు. వెంటనే బీడీ కిటికీలోంచి విసిరేసి "యిన్ని కన్నాలున్న బీడీ ఎవుడు కాల్చ్రా బాబూ ! బీడీకి కన్నాలు, బేంకు యినప్పెట్టికి కన్నాలు, బడ్జెట్టుకి కన్నాలు, ఎగిరే ఇమానం యింజన్లో కన్నాలు. అంతా కన్నాల బతుకులై పోనాయంటే నమ్ము !

"నా సిన్నప్పుడు అణా ఇచ్చి బీడీకట్టిమ్మంటే అర్ధణా తిరికిచ్చీసీవోరు. కట్టసించి బీడీ వెలిగిస్తే సారామీదికే పోయీదికాదు మనసు. అర్ధణా యిచ్చి కాఫీ తాగితే యిలా యెలా గుండేదనుకుంటావేటి? కాక్ టెయిలుండే, కాక్ టెయిల్లా గుండేదంటే నమ్ము. ఇంతకీ ఈతకల్లు, ఎనోటియా సారా తాగే మీ కేటి తెలుస్తాదిలే కాక్ టెయిల్రుసి !

"నా సిన్నప్పుడు అణా యిచ్చి యీ సొరకాయలు కొని యిలా పొయ్యిమీదెట్టేసరికి ఎన్నైపోయీవి ఇప్పుడో ! రూపాయిన్నరిచ్చి యీ సొరకాయలు కొని పొయ్యెక్కిస్తే పొయ్యారిపోద్ది. మొన్నేటైందో ఎరికా ? మా యాడది మాంసం వండి అన్నానికూకోసి, తినకుండా లెగిసిపోనాది. "ఏటేపిల్లా? మాంసం ఒగ్గేసినావే" అన్నానో లేదో, తాను పాంలాగ తోకమీద నెగిసి "ఇది మేకమాంసవా? మోటారు టైరుముక్కా? మా గొప్పమాంసం తెచ్చేవుగాని వల్లకుండు" అని కళ్ళెర్రజేసింది. మళ్ళీ వాసికి మాంసవంటే ఎంతిష్టమో తెల్సా? ఎప్పుడో ఫాల్డి నన్నే తినేస్తాదేమో ననిపిస్తాది.

"ఇప్పుడంతా డబ్బు గురూ ! డబ్బు ! ఇలువైన సరు కెవ్వరికీవొద్దు. ఇక మనిసి యిలువ అసలేవద్దు.

"డబ్బు సూపితే చాలు. ఈదిలో కోతాడుద్ది ఇఁట్లో ఆడది కోతిలాగాడుద్ది. డబ్బుంటేసాలు, కార్లు కొనొచ్చు మేళ్ళు కట్టొచ్చు దేఁవుఁ డెరుగు తిరక్కపోతే ఏ సెయి ర్మనో. ఏమ్మెల్యేగూడా అయిపోవచ్చు.

"నీకు డబ్బుంటే, నీ కొడుక్కి బంగారు బొమ్మలాంటి కోడలు బంగారం సంచుల్తో వస్తాది. నీ కూతుర్ని గొప్ప డెవడో కట్నం నేకుండా పెళ్ళి సెయిసుకుంటాడు నీ కొడుకు తరుడుఫారం ఎందుకు దాక్నేదనడగరు. నీ కూతురు ముంద లేసు అచ్చమ్మాస్పత్రిల్లో ఎందుకు జేరిందనడగరు నీబామ్మర్ది కర్రి మంత్రసాని ముండ నెందుకు, పీకపిసికి సంపేశాడనడు గరు. నీ వాంశంవద్దు, నీ గుణం అసలేవద్దు. నీ సదువేటనడ గరు. నీ డబ్బు కావాలి పెపంచానికి. ఆకిరికి దొంగ నల్ల మందు హోల్సేలు యాపారం నీదేననికూడా పట్టించుకోరు.

"ఇంతెందుకు, ఈదిలో కెళ్ళు. ఎల్లి, రూపాయలసంచీ గలగల్లాడించు. నీ పక్క నెంతమంది సేరుతారో సూసుకో.

"నీ కారమ్ముతా ననొకడొస్తాడు. నీ కిల్లు అమ్ముతా నని మరో డొస్తాడు. నీకు వాళ్ళు అమ్ముతానని పదిమంది వొస్తారు. మళ్ళీ ఆళ్ళు సూడ్డాని కెలా గుంటారో తెల్సా ? రావణాసురిడికింద ఏడుస్తున్న సీతమ్మోర్లలా గుంటారు.

"ఇంతెందుకు; పదిమందిలో పోలీసోణ్ణి పబ్లిగ్గా సెప్పట్టు

కొట్టిపదిరూపాయల్నోటు ఆడిసేతిలోపెట్టు. నువ్వూ, ఆడూ ఏదో లెంపకాయలాట లాడుకుంటున్నట్టు నవ్వేసి ఎల్లిపోతాడు.

"తిరపతెల్లు కాని సైలుగిగర, దిగకుండానే ఎంత సేసినరుడి గుడేప్ప తిరిగి డబ్బుసూపి. ఏడుకొండలూ ఒక్క-బిగిని గంతేసి నీవొళ్లో వాల్తాడాస్వామి.

"ఈ రోజుల్లో పాకీవోడు మొదలుకొని పరబ్రహ్మం వరకు, డాట్రుబాబు మొదలు డాఫర్నాయాల వోరకూ అందరికీ ఒకటే కావాలి. ఏటనుకున్నావ్ ? డబ్బు !

"నీకు డబ్బు నేకపోతే నువ్వు గాంధీగార్లాటోడివైనా నీ మొకంమీద ఉమ్మమన్నా ఉమ్మరు. గాంధీగారైనా— మొదట్లో అన్యాయకం రోజులు గాబట్టి బతగ్గలిగేడు గాని ఈ మాయదాగ్రోజులొచ్చేక బతకనిచ్చినారా ! కాలిసి నంపేసినారుగాని – ఆ బాబుకే యింత డబ్బుండి లంచమిచ్చి పది మంది పోలీసోళ్ళని సుట్టూ ఎట్టుకుంటే సచ్చిపోయావోడా ? ఆ బాబుని సంపెసీవోరా ?

"ఈ డబ్బుదగ్గర మనిసిని మనిసి నమ్మడు. పెళ్ళాన్ని మొగుడు నమ్మడు. పిల్లని తల్లి నమ్మదు. దేశాన్ని దేశం పొట్టనెట్టేసుకుంటాది. నామాటబద్దమైతే ఈ పాలెల్లి మీ గూండనాన్ని దానమ్మగోరిచ్చిన ఆరెకరా లమ్మేసి నీకు సెకండేండు టాక్సీ కొనిపెట్టమను. అది ఈ రేత్రికే నీ సావగుడ్డ ఉదిరుగుమీద పారీబోతే నన్ను నంజకొడుకని పిలు. నేను పట్టుకొస్తాను, ప్రోనోట్లేకుండా పద్దొందలు అప్పియ్యమని నీ

తమ్ముణ్ణి ఈవేలే అడుగు ఆసొక్కుకి (shock) ఆడుసచ్చినా పోతాడు. నేకపోతే నిన్ను సంపేసినా సంపేస్తాడు.

"రెండు పిట్టలు కలిసుంటాయి. రెండు పుల్లు కలుసుం టాయి కానిద్దరు మనుషులు కలుసుండరు, డబ్బు సంవందం ఏఁ పీఁ నేకపోతే.

"డబ్బుదగ్గర న్యాయం నేకపోతే మన్సైపోతావు. నువ్వు లారీ నడుపుతే రిటన్లో లోడేం లేదని నీ ప్రొప్రైట్రుతో అబద్ధం సెప్పకు నువ్వు పంచదారమ్ముతే కాయితానికి కాణీ పుచ్చుకోకు. బియ్యం అమ్ముతే రాళ్ళు కలపకు. పాలమ్ముతే నీళ్ళు కలపకు. యాపారం చేస్తే దొంగలెక్కల్రాయకు. అలాసేసి వచ్చేవేడు నీ ఎడ్రసు నీకు తెలుస్తే నాకొచ్చి సెప్పు. నీ కిల్లుండదు. నీ భూమి సావుకారుది. నీ పెళ్ళాం నీ కొల్లదు. నీ కుక్కే నిన్ను కరుస్తాది నీ వప్పు తీర్చనేక నూతిలో గెంతి నరకానికి పోతావ్ ! పోతే పోతావు డబ్బులే నెదవ్వి. నా ఏడుపిల్లా నుయ్యి మాకు పనికిరాదనే" అని ఆగేడు.

చుట్టూ వున్నవాళ్ళు ఆలోచనల్లో పడ్డవాళ్ళలా మాటాడకుండా వూరుకున్నారు. కాని వాళ్ళలో ఒకడు "అయితే డబ్బుకోసం ఏ పీకన్నా కోసీమంటా వన్నమాట" అన్నాడు.

"ఆ తప్పుమాట నా కంటగట్ట బోకండొరె. నాకు పరమసయ్యం. అసల్నాకు డబ్బంటె యిష్టనఁని ఏనంజికొడుకు నీతో సెప్పింది ? కట్టుకున్నా కొగ్గకూడదని మాఘాడదాన్నో

వుంటున్నాగాన్నేకపోతే ఏనాడో సన్నాసినై పోయుండే వోణ్ణి; నా నసలు ఋషిలాంటి మడిసిని.

"ఇంతకీ కళ్ళారా మాడాట్రుబాబు కత సూసేక్కూడా డబ్బుకి లొంగిపోమంటార్రా బావుల్లారా" అని మూడు నిలువుల నిట్టూర్పు భూమిలోకి గుచ్చి ఆగేడు.

"ఎవుర్రా డాట్రు? ఏమా కత" అని పంచతంత్రంలో రాజు కొడుకుల్లా చుట్టూ వున్నవాళ్ళు అడిగేరు.

"అయితే సెప్తా వినుకోండి" అని బీడీకట్టలోంచి ఒక బీడీ ఎంచి, ముట్టించి, బీడీ కంపెనీవాడి తల్లీ, పెళ్ళాల శీలం శంకించకుండా కధ ఆరంభించేడు. "నేను మీ ఊర్రాకముందు ఎక్కడుండే వాడ్నో తెల్సా?...లో. అక్కడో పెద్దాస్పత్రిల్లో పన్జేసేవోడ్ని. పెదాస్పత్రిరంటే జనరలాస్పత్రి అను కునేరు జనరలాస్పత్రికెల్తే పేషెంటుకి తోడెల్లినోడు ముందు సస్తాడు. ఆ ఎనక పేషెంటు సస్తాడు. అది కాదు మా యాస్పత్రిరి మాది "పంకజం నర్సింగ్‌హోమ్". ఆ వూరి కొండపక్కని సంద్రాని కెదురుగా వుండేది.

"ఆ యాస్పత్రికి తొలీసుట్టు నౌకరీకెల్లి రిచ్చాదిగి, దాని కాంపౌండు గోడ సూసేసరికి గుండె నల్లబడిపోనాది. తొలుసుట్టు సెంట్రల్ జైలు గోడ సూసినప్పుడలాగే అనిపించిం దొరే. లోన కెల్లబోతే గేటుకాడ గూరకావోడు 'గెంటే బోనాడు. ఆకిరికి నా కాయితాలూసి ఒగ్గేసినా డనుకో.

"గేటుదాటి ల్లోన కెల్లబొయ్యేసరికి కళ్ళు ఝుమ్మన్నాయనుకో. అదేదో పెద్ద హోటేలుల్లాగో, సినిమాకంపెనీ

లాగో వుందిగానీ ఆస్పత్తిర్లాగ నేదు. గేటు దాటగానే ఎకరాం లెకరాల పూలతోట; సొరగంనుండి రతనాలు రాలిపోయినట్టు ఆటి పువ్వులు.

"ఎన్నెల రేత్తిరి పువ్వుల మొక్కల పక్కన సిమ్మెంటు బెంచీమీద కూచుంటే జౌత్యాన్నా సల్లు సల్లగా తుంపర్లా బసుతూవుంటే నా సామిరంగా...సస్తె యీ ఆస్పత్తిరిలోనే సావాలనిపిస్తాది.

"ఇంకాస్పత్తి రెలా గుంటాదనుకుంటావేటి? నా కోవారంగు గోడలు చూస్తె కొరుక్కు తినేయాలనిపిస్తాది. దాని నేల్లో నీ యెదవ మొకం సూసుకు గెడ్డం గీసుకోవచ్చు. ఆస్పత్తిరి ఆరంతస్తులు, ఆపరేసనలన్నీ ఆరో అంతస్తులో, మిగతా అంతస్తుల్లో అన్నీ స్పెషల్ వార్డులు, కింద అంతస్తులో ఆఫీసూ, కన్సల్టీ మనుషూమూ, కంపోండర్ల గదీనీ.

"పేషెంట్ల కిచ్చీ గదు నెలాగుంటావేటి? దేనికీ బైట కెల్లక్కర్లేదు. ప్రతీగదికీ బాత్రూముమూ, లైట్లున్నుంటాయి ఆ యాస్పత్తిరిలో ఒక హోటేలు, ఒక మందులాసవు, ఒక మామూలుసాపు, ఒక పుస్తకాలాసవు, ఒక బీడీకొట్టు అన్నీ వున్నాయి ఒక బయస్కోపూ, జట్టలాసవూ లేవన్న మాట గానీ, లేకపోతే అదో సిన్నాకేసనుకో. ఆ యాస్పత్తిరి యింటిపన్ను యిరవై వేలు, కరెంటు కరుసు మూడువేలు.

"ఇంకాస్పత్తిరి కొచ్చేవా ళ్ళెలాటి వాళ్ళనుకుంటా వేటి?

"పేకలవరకూ లంచాల్తినే పెద్దుద్యోగులు, నీ యమ్మ

నస్తూంటే నీ పెళ్ళాంవుస్తె అమ్మేంచేసి నీకు పదిరూపాయల మందు యిరవై కమ్మేతారే అదిగో అలాటోళ్ళు; యీ ఏల కడితే రేవు కొట్టుకుపోయ్యే బ్రిడ్జిలుకట్టే కంట్రాక్టర్లు; రేత్తిరికి రేత్తిరీ షిప్పుల్లోంచి బ్రాందీ, సల్లమందూ దింపి బంగారమ్మేళ్ళు కడతారే ఆళ్ళు; అంతా అలాంటోళ్ళే ఆ యాస్పత్తిరికొచ్చేది.

"పల్లెటూరి నాయుడి నాలుగో పెళ్ళాం తన సైజు కుర్రాడితో పట్నవాసంలో వుండడానికి లేని జబ్బు సెప్పి మా యాస్పత్తిరిలోనే వుండేది. కలకటేరు పెళ్ళాం కానుపు మాకాడే. ఎప్పటికీ సవర్తాడని సూపరెంటు కూతురు ఆపరీసనూ మాకాడే.

"అంతే కాని నీలాట్నాలాటి బీదెదవలు రారక్కడికి. అలాటో డెవడైనా మతిసెడి వచ్చేడో, గేటుకాడ గూరకా వోడు, గేటుకాడే పీకపిసికి సంపేస్తాడు.

"ఇక మా బాబంటావా? ఎప్పుడూ ఎవరితోనూ మాట్లాడ్డు. అచ్చు సినిమా హీరోలా గుంటాడు. పెదాలమీద సిన్న పాపులా అంత సిరునవ్వుతో ఏవురొచ్చినానరే మూడు మాటల్తో ముగించి పంపేసీవోడు. ఈ బాబు ఆస్పత్తిరిలో ఆడే మాటలన్నీ ఇంగ్లీసూ, తెలుగూ కలుపుకుంటే రోజుకి అరవయ్యుంటాయి. ఆ బాబెప్పుడూ నవ్వడోరే. (ఎప్పుడూ నవ్వని మొగాడ్నీ, ఎప్పుడూ ఏడవని ఆడదాన్నీ నమ్మకూడదంటారు.)

"ఆ బాబు కింద ఆడోళ్ళతోసహా ఆరుగు రసిస్టెంట్లు,

మూడు పుంజీల మంతర్సాన్లు; యికనర్సులూ, వార్డుబోయిలు సంగతి సెప్పన్లేనేలేదు" అంటూ అతను మరో బీడీ అంటించడాని కాగేడు.

"యింతకీ నీ కేటుద్దోగం ఆ యాస్పత్రిలో" అని అడ్డు తగిలేడు ఒకడు.

"షాపుర్ ... పేరుకే డ్రైవర్నిగాని డాక్ట్రుబాబుకి సెక్రెట్రీడాటో డ్ననుకో. నాతో సెప్పందీ ఆ బాబేపనీ సేసీ వోడుకాదు. పొద్దుటేల ఇంటికాడ్నుంచి ఆ బాబు నాస్పత్రికి కారులో తీసుకొస్తా వుంటే ఆ ఏల ఏ ఆపరేసను సేస్తాడో, అదెంత కష్టవో, ఆ ముందట్రోజు పేషెంటు ఎందుకు సచ్చిపోయాడో, అన్నీ సెప్పేవోడు. అసల్నాకు డాక్ట్రు వన్నేర్పుతానని బతిమిలాడీవోడు. అప్పుడ్నేరుసుకున్నా బాగుండేది. ఇప్పుడీ నారీ డ్రైవరుద్యోగం తప్పిపోయాది.

"ఆ బాబెంత మంచో డనుకుంటావేటి ? రెక్కల్లేవు గాని దేవుళ్ళాటోడు. ఆ బాబు సెయ్యేసీసరికి వొళ్ళు సల్లబడి పోవాల. నూటారు జొరవున్నోడికి. ఆ బాబు సూప్పడేసరికి ఎవరన్నా సరే – ఆకరికి మన లారీ కంపెనీ పొప్రైటరు ముండ దురగమ్మలాటిదైనా సరే కసీవాలిసిందే.

"ఇంకా బాబు వొయిద్దె మంటావా ? ఇవరించడం నా తెరంకాదు. పేషెంటుకి ఆకలేస్తేమందు, ఆకలెయ్యకపోతే మందు, నవ్వొస్తె యిండీసను, ఏడుపొస్తె యిండీసను పిల్లలు పుట్టడాని కాపరీసను, పుట్టకపోడాని కాపరీసను. ఆ బాబు కాడ వొయిద్దెం లేని జబ్బు లేదుపో !

"ఇక మడిసంటావా? సూస్తె యముడు కూడా మొను జోతు దిగిపోతాడు. నచ్చి ఎదవకూడా సావడం మానేస్తాడు. ఎంతటోడికన్నా ఆ బాబుని సూస్తె హడల్ !

"ఆస్పత్తిరి గేటుకాడ, కేడిలాక్ కారెనక సీట్లోంచి దర్జాగా దిగి, గేటుకాడ గూరకావోడి సలావందు కోకుండా ఆస్పత్తిరిలో నడిసెల్లిపోయీ పెద్దపుల్ని నువ్వెప్పుడైనా సూసేవా? అదుగో, అలా సూసివో రతన్నంతా. ఆస్పత్తిరి కొస్తూవుంటే; ముందు రేత్తిరి మూడు పుకుళ్ళుపోసిన మంత రానిముండకూడా హుషారు గుండేది అతి నొచ్చేనరికి.

"ఆ బాబుకి పెళ్ళయిందా?" ఎవరో అడిగేరు.

"నువ్వాల్లకుండారే నేకపోతే కీళ్ళిరిసేసి కిటికీలోంచి విసిరేగల్ను. సుట్టపీకంతున్నావ్, నీ కెంత తొందర్రా నంజి కొడకా! కత సెప్పడం రానసరిగదా, యినడం కూడా రాదు మనెదవలకి.

"పెళ్ళయిందిరా బాబూ, అయింది. మా అమ్మగోరెలా గుంటార నడగవేం? బంగారబొమ్మ; రతనాల రాసి; ముట్టు కుంటె మాసిపోద్దేమోనన్నట్టు పింగాణీ బొమ్మలా గుండేది. ఆయమ్మ దాహం పుచ్చుకుంటే గొంతులో నీల్లు కనిపించా లన్నమాట.

"ఆ యమ్మ కూకున్నసోట తవ్వితే రతనాల గనుండ వోలసిందే.

"ఆ యమ్మ సెయ్యిపడితే గొడ్డుటావు గ్గూడ సూలు కట్టియ్యాల్లి.

"ఆయమ్మ సూప్పడితే నువ్వుకూడా యిమానం డ్రైవరువై పోతావన్నమాట. ఆయమ్మ రాములోరి కాలంలో పుట్టుంటే, సీతూనికి రావణాసురు డెల్లకపోయీవోడు.

"అంతందం నా జనమలో సూళ్ళేదురా బాబూ! నేను ఆయమ్మని సూసిన కళ్ళతో మీ దయిద్దరం మొకాలు సూసి, ఆ యమ్మని కూకుండబెట్టి కేడిలాక్కర్రు నడిపిస్నేను, బ్రేకుల్లేని దురగమ్మ లారీ నడుపుకోవా ల్సొచ్చిందంటే అంతా నా కరమరా, బాబూ! సారా అమ్ముకున్నోళ్ళో సోడా లమ్ముకున్నట్టున్నాదంటే నమ్ము నా బతుకు.

"నా నారికాడ నౌకరీక్కుదురుకుండి నరికే ఆరికి మూడేళ్ళబ్బాయి, ఆ తరువాత యింకెవరూ లేరు. యింకుండకుండా ఆ యమ్మకి ఆపరేసను సేసేరట ఏదో జబ్బు సేస్తె.

"యింకబ్బాయెలాగుండేవోడంటావేటి? మొన నరసిమ్మలు బడ్డీకొట్టుకాడ బాలకిష్నుడి బొమ్మలేదూ? అదుగో అలా గుండేవోడు, గిరిజాల్తో! బంతులంత బుగ్గలమద్దిల మూప్పావించీ మూతి; యిదుగో ఇంత ముక్కు; పాల తెలుపు; నవ్వితే ముత్తెలవోన పడ్డట్టుండేది. యిదిగో యీ సేతుల్తోనే పెంచేను.

"కుర్రోడు ఎంత సురుకంటావేటి! ఆరేళ్ళొచ్చీనరికల్లా నా ఒళ్ళో కూకుని కార్నడిపీసీవోడు, సదువుతున్న దొర్ల బళ్ళో ఫస్టుపెయిజులన్నీ ఆ బాబువే.

"ఆ డాక్టరుబాబుకి నానంటే ఎంత దయా! ఎంత[illegible]

మానం! ఏం పండుగొచ్చినా... ఆకిరికి పీర్ల పండుగొచ్చినా సరే "యిందరా ఎంకటేశా! యీ పదిరూపాయిటా పట్టుకెళ్ళి పిల్లల కేదన్నా కొనిపెట్టరా ... అనిచ్చేవోడు. నాకు పిల్లల్లేరనీ, మా యాడదాన్కేత మూడుముళ్ళూ ఏసి న్నేనుగా స్నరికదా, మూడుకళ్ళున్న యీశ్వరుడుకూడా కనిపించలేడనీ, ఆ బాబు కెన్నిసార్లు సెప్పినా గేప ముండేది కాదు.

పొద్దున్న నిమిది గంటల కాస్త త్తిరి కెత్తే మళ్ళీ రేత్తి రెనిమిది గంటలకే తిరిగి రావడం. యీలోన చేతుల్నిండా పనే. నూర్రూపాయల్నోటూ, నూరిన కత్తులూ పట్టుకుందుకే పుట్టేడా బాబు. రేత్తి రింటికొచ్చి తాన్నవాడి అమ్మగారి కెదురుగా కూకుంటే సాలు ఆ బాబు మొహం లారీ లైట్లా గెలిగిపోయాది. ఆ యమ్మంటే అతని కంతపేమ.

"తాగీవోడా మీ డాట్రు ?" ఎవరో అడ్డుతగిలేరు.

"ఎవడ్రా నువ్వు? రాములోరి పుట్టిన్రోజుకి, రహీం సాయిబు తద్దినానికి ఏట్రా సంవందం ? ఆ బాబు తాగితే నీ కేం ? తాక్కపోతే నీకేంరా ? ఔన్రా, తాగీవోడ్రా ! తాగీవోడు. నీలా బెల్లంసారా మట్టుకాదు. ఆ బాబు తాగిబుడ్లు సూస్తేనే, పువ్వులుగుచ్చి టేబులు మీద ఎట్టుకోవా లనిపిస్తాది. అంత బావుంటాయి. యింకాటి కరీదు యింటే గుండె పగిలి సస్తావ్, వల్లకుండు. కద సెప్పనీ.

"యింత మంచోడైనా ఆ బాబు కొకటే లోపం. సెందురికీ మచ్చున్నట్టు, బీదోళ్ళంటే గిట్టదు. దరమం అన గెరుగడు. అతన్నోపాలిసి చూస్తే మన దుర్గమ్మ నాల్గుగ్గ

నేతులున్న దరమదేవతే సనుకో, ఆ బాబెదుకే ముష్టోడు పడి సస్తాంలే అరొాన్ను మందియ్యాడు. అణా ద ర మ మియ్యాడు.

"ఆ బాబు జనమలో ఏదో రహిస్సెం వుండుంటా దనీ, ఎప్పుడో బీదోళ్ళ సేత కండుజెల్ల తినేసుంటాడనీ అను మానమేసీది. ఆకిరికి ఎలాగై తేనేం పట్టేసే నా రహిస్సెం.

"ఆ బాబూ, మా యమ్మగోరూ మేనత్త మేనమాం పిల్లలట. సిన్నప్పుడు ఒక బేబిలుకాడ తిని, ఒగ్గదిలో పడు కుండేవోరట. సిన్నప్పట్నుండీ ఒకళ్ళ నొకళ్ళు పెళ్ళి సేసు కుందా రనుకుండీవోరట. ఆళ్ళ పెళ్ళి మొకట్లో ఆళ్ళ పెద్దో ళ్ళకీ యిష్టమేనట.

"కానీ మా బాబు పరీచ్చె ప్రేక్టీసు పెట్టేసరికి అత నాస్తంతా అరించిపోయిందట. అతని తండ్రి తనాస్తంతా పందెపు గుర్రాలతోకలకీ, పట్నపుసానుల కోకలకీ ముడెట్టేసి సచ్చిపోనాట్ట. ప్రాక్టీసు పెట్టబొాయ్యాసరికి పకీరై పోనాట్ట.మా బాబు, అతగోడిమేనమాంకి ముప్పైలచ్చలాస్తుందిట. 'నాలా ముప్పైలలచ్చలాస్తి నేకపోతే పోనాదిగాని, మూడుకాన్లు కరీదు సెయ్యవ్. నీ కెలాగిచ్చేది పిల్లనీ," అనేసేట్ట మా బాబుతో. అప్పుడు మా బాబు 'మూడేళ్ళు టయమియ్యి. మూళ్ళచ్చలు పట్టుకొస్తే పిల్లనియ్యి. నేకపోతె నీ కూతుర్ని నీ కిష్టమొచ్చినోడి కిచ్చి పెళ్ళిసేసెయ్యి. నేనొచ్చి అచ్చింత లేస్తా,' అని బతిమిలాడి మూడేళ్ళు టయం పొంది కత్తివట్టి ప్రేక్టీసు పెట్టేట్ట.

ఇప్పటట ముష్టెత్తూ మూణ్ణాల పరక కొాకపోయినా,

తర్వాతందుకుండా బాబు రాశి. ఆ మూడేళ్ళూ ఆ బాబు నిద్దరేపోనేదుట. అసలన్నవేఁ బోంచెయ్యలేదట లచ్చుమీద లచ్చ లాదిజించి పారీసీట్ట. మూడేళ్ళూ అయ్యేసరికి 'ఇదిగో, మాఁవాఁ! మూళ్ళచ్చల మీద మరో అరలచ్చ మిగిల్చేను. యిప్పు డేటంటావ్?' అని మా యమ్మగోర్ని పెళ్లాడేసేట్ట.

"కాని ఆ మూడేళ్ళలో పట్టుకున్న దన దాహం, మరి డమ్మకు పట్టుకున్న రకత దాహంలా, మన దురగమ్మ కూతుర్ని పట్టుకున్న తురక దెయ్యంలా మరొగ్గలేదా బాబుని. లచ్చిందేవికి తన బతుకు బలిచ్చేసినా డనుకో.

"ఇలా గుండగా మూడేళ్ళై ద్దిప్పటికి. ఆ ఏల దసరా దసిఁవిఁ. ఆ బాబు ప్రేక్టిసెట్టిం దాపొద్దే. రేత్తిరి కింట్లో పెద్దపారిటీ ఏర్పాటు చేసినాడు. ఆ మద్దేనం రెండయ్యే వరకు పనేసి కారెక్కి 'మరి మద్దేనం రావద్దు పోనీరా ఎంకటేశా' అన్నాడు. నేను కారు లాగించి - కారంటే కారా రెక్కల్లేవుగాని గాల్లో ఎగిరిపోద్దనుకో. అనెల్దానింజను యిమాన పింజనట - నాకు గేటు దాటించ బొయ్యేసరికి అడ్డంగా రోడ్డుమీద లారీ వస్తె గేటుదాటి కారాపేసేను. గూరకావోడు గేటేసేడు నాను గేరు మారసబోతూ వుంటే పరిగెత్తుకొచ్చే డొరే ఓ జాలడోరు. మని షెలాగున్న డనుకున్నావేటి? గట్టునబడి మొన్నటిపొద్దు సచ్చిపోయిన నల్ల సేపలాగున్నాడు. ఆడు నిలబడుంటేనే బతికున్నాడనుకుంటాంగాని పడుకోబెడితే సచ్చిపోయే డనుకుంటాం.

"ఆడి వొంటికి గోసీ తప్ప ఏట్నేదు."

"కంటిని సీకటితప్ప మరేట్నేదు."

"బాబూ ! డాట్రుబాబూ ! రచ్చించు, రచ్చించు, పిల్లోడు సంద్రంలో పడిపోనాడు. అల్లరిగో మావోళ్ళు మోసు కొస్తున్నారు. బాబ్బాబూ ! యింటి కెళ్ళిపోకు; రచ్చించు," అని కారు కడ్డం ఎడ్డాడు.

"ఈడి నెత్తిని భేడకా సెడితే, అణాపరక్కి ఎవుడూ కొండు, యిప్పుడింటి కెళ్ళకుండా యీడి కొడుకుని రచ్చిస్తే యీ డేటిస్తాడు ? ఏటివ్వగల్డు ? యిశ్వాసం ఎవుడిక్కావాల? పావలాపర కిచ్చి కల్లురొట్టి కొనిపారేస్తె యీడికుక్క సూపుద్ది యీడికంటే ఎక్కు విశ్వాసం," అని మా బాబను కున్నట్టున్నాడు. అసలాబాబేటనుకున్నా నాకు తెలిసి పోద్దిలే.

"ఆ బాబు ఆ జాలారోడాం కోపాలీ, నావాంకోపాలీ సూసి 'దరమానుపత్తిరికి తీసికెళ్ళం' డని అడ్డా అని, 'పోనీరా' అన్నాడు నాతో, నాను పోనిచ్చినాను

"మా వెల బోయీసరికి ఆనందు కలకటేరు కొడుకు పుట్టినరోజు పారిటీ కెళ్ళేడు. 'రండి రండి' అంటూ మా యమ్మగోరెదురొచ్చినాది. మా బాబు కారు దిగి 'వణ్ణం దిని బేగి రారా ఎంకటేశా ! ఊళ్లో కెల్దారి, అని నన్ను పంపించీసేడు.

"అరగంటలో వణ్ణం దిని నా నొచ్చీసినాను. అప్పుడుకే సూటేసుకొని తయారై పోనాడాబాబు కారెక్కి 'జెనర లాస్పత్తిరికి పోనీరా,' అన్నాడు మాం ఆసుపత్రిల్లో కెల్ల బోయీసరికి మా కారుజూసి ఓ డాట్రు పరిగెత్తుకొచ్చి

నాడు. యిలా ఎలా పరిగెత్తేడనుకున్నావేటి? అల్లప్పుడు మన సిటీసర్వీసు సివంచలంగోడి బస్సు స్టూడెంటు కుర్రోళ్ళు తగల బెట్టేసి, సివంచలంగోడిని కాలిశీనాడికి ఆ డెంటబడితే ఆడు పరిగెత్తినాడే - అప్పుడ్నేను నాయరుకొట్లో టీ తాగు తున్నాన్లే - అదుగో ఆ సివంచలంగోడ్లా పరుగెత్తుకొచ్చినా డా డాట్రు. ఆ బాబూ, మా బాబూ ఏదో యింగ్లీసులో మాటాడుకొని పరుగెత్తినారు. ముందాళ్ళు, ఎనక నేనూ ఏకబిగిని మూ డంతస్తు లెక్కేసినాం. తోవలో అగవడ్డ పతీ డాట్రూ మా యెనక బడ్డాడు.

“మూడో అంతస్తు జేరేక ముందున్న డాట్రు ఒగ్గది తలుపు తీసినాడు. మా బాబు గదిలో కెళ్ళబోయి గదిలో నేల లేనట్టు నిలబడిపోనాడు నానెళ్ళి సూద్దునుకదా!

“గది మద్దిల బల్లమీద మా అబ్బాయి బాబు సచ్చి పడున్నాడు. నీరు మింగీసేడేమో, కడుపు బంతిలాగై పోనాది. బాబోరే! నేన్జెప్తా సినుకో. నను కన్నతండ్రి నా సేతుల్లోనే పేనా లొగ్గేసనాడు. నన్ను కన్నతల్లిని యిదుగో, ఈ సేతు ల్లోనే బూడిద సేసీసేను. అప్పుడు కూడా నా కింత కష్టం కలగలేదంటే నమ్మండోరే.

“వచ్చేవా నాన్నా!” అన్నట్టు అబ్బాయి బాబుకళ్ళు మావేపే సూస్తున్నట్టున్నాయి. కాని చిత్రవేటంటే మా డాట్రుబాబు ఒక్క మాట మాటాడితే సన్ను సంపుకుతిన్నం తొట్టు. ఒక్కకన్నీటిసుక్క రాలుస్తే నానుబారికాడికపుట్టినట్టే.

“అబ్బో! గొప్పోళ్ళు కష్టం సుకం ఒక్కనాగే అనుభ గించీన్తారు. మన బీదెదవలే - యెవడన్నా మన గుడిసెలకాడి

కొచ్చి బీడీ కాల్చుకోనాడికి అగ్గిపుల్లగీస్తె కొంప లంటించీసి నట్టు గోల సేసేస్తాం. మన పిల్లోడికి రెండిరోసినా లైతే సచ్చి పోయినట్టే ఏడిసేస్తాం. కాని గొప్పోళ్ళలా కాములే.

"సుట్టూ వున్న వాళ్ళంతా కుసింత తెలుగులో, ఎక్కు వింగ్లీషులో మా బాబుతో ఏటేటో జెప్పేరు. నా కరద మయిందేదంటే – మా అబ్బాయిబాబు ఆస్పత్తిరి కొచ్చిన ఎంటనే పేనం ఒగేసినాడనీ, పావుగంట ముందొస్తె సచ్చి పోయీవోడు కాడని మాత్తరం అరదమైయింది.

"ఆకిరి కెలాగైతేం నాలుగ్గదులు దాటి యీాది వోరండాలో కొచ్చినాం. ఆ గుంపెనకాల నానున్నాను. ముందు మా బాబున్నాడు.

"వోరండా మలుపు దిరగ్గానే మా బాబు దెయ్యాన్ని సూసినట్టాగిపోనాడు. ఏమైందో ఏటోనని నాను ముందు కెళ్ళి సూద్దునుకడా ! మా కెదురుగ్గా ఎవుడొచ్చినా డంటా వేటి? సచ్చిన పిల్లసేవ శవం జాలారోడు "పిల్లా డెలాగు న్నాడు బాబూ," అంటూ ముందర కొచ్చినాడు.

"ఆడ్ని సూసేసరికి మాబాబు కాళ్ళాడక, పక్కనే బెంచీమీద కూలబడిపోనాడు. మోకాళ్ళమీద సేతు లెట్టు కొని, సేతుల్లో మొకం మెట్టుకొని ఉండచుట్టుకుపోనాడు. కా నప్పుడుమాత్తరం మాబాబు కన్నీటిసుక్కలు ఆ బాబు జోళ్ళమీాదే పడ్డాయొరే !

"కాని ఆ బాబుదగ్గర కెవరూ ఎల్లనేలేదు. కాస్సే పేడిసేస్తెగాని దుఃఖం కడుపు కోసేస్తాదని మావంతా వల్ల కుండిపోనాం.

"అయిదు నిమిషా లయ్యేక ఒక ముసిల్డాట్రు మా బాబుకాడ కెల్లి బుజమ్మీద సెయ్యేసి నెగమన్నాడు. కాని మా బాబు నెగనేదు. ఆ ముసిలాడు కుదిపినాడు. కుదిపీసరికి కిం కేటుంది. మా బాబు నేలమీద కొరిగిపోనాడు. అంతా క్లోజై పోనాది.

" ఆ బాబ్బతికున్నన్నాళ్ళు బీదోళ్ళ కేసాయం సెయ్యనేదు. ఆళ్ళని సచ్చిన పురుగుల్లా సూసీవోడు. ఆళ్ళు కూడా తన నలాగే సూస్తా రనుకునివోడు కాబోలు. ఆ జాలారెదవ తన పిల్లోడిపట్ల యింతబిమానం సూపిస్తాడను కొనుండడు.

"బిడ్డ సచ్చిన సాక్కు (shock) నిలబడినాడుగాని బీదోడు సూపిన సత్తేనికి నిలబడ్నేపోనాడు. ఆ సాక్కు సచ్చి పోయి ఆసుపత్రి రొరండాలో దిక్కుమాల్ని సెవంలా పడి పోనాడు," అని అతను ఆగి బీడీ ఆఖరిదమ్ములాగి, కిటికీ లోంచి విసిరేసి, తనకథ ఎఫెక్టుకోసం అందర్నీ కలియజూసేడు.

"మీ యమ్మగో రేమైనారు," యెవరో అడిగేరు.

"ఏటాద్ది, కనుకున్నాడు పోనాడు. కట్టుకున్నోడు పోనాడు ఆళ లగ్గిలోపడి పోనాయి.

"ఇంతకీ కంట్రాక్టరు కనకయ్య సస్తె, మొకానిక్కు ముత్తుస్వామిగో డున్నాడనుకోడానికి మన దురగమ్మలాటి దిగా దొరే మా యమ్మ.

"ఆయమ్మకత మరోపాలెప్పుతాగాని, దిగుదిగు టేసన నొచ్చేసినాది," అంటూ అతను రైలు దిగిపోయేడు.

— o —